పత్రికాప్రకటన                                                        కాకినాడ, నవంబరు 24, 2020

జిల్లాలో డా.వైఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ సేవలను పట్టిష్టం చేసే విధంగా అధికారయంత్రాంగం చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖాధికారులకు జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి ఆదేశించారు.

మంగళవారం రాజమహేంద్రవరం సబ్-కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి పిహెచ్సి వైద్య అధికారులు, డివిజనల్ స్థాయి అధికారులకు ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రులు లో చేపట్టే చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ వీసికి కాకినాడ కలెక్టర్ కార్యాలయం నుంచి జాయింట్ కలెక్టర్( అభివృద్ధి) కీర్తిచేకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్ధేశంతో డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరే విధంగా జిల్లాలో ఆరోగ్య శ్రీ సేవలు అందిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో సదుపాయాలను మరింత మెరుగు పర్చడమే కాకుండా ఆపదలో ఉన్న వారికి సక్రమంగా వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వున్న 182 ఆరోగ్యశ్రీ నెట్ వర్కు ఆసుపత్రులను నిత్యం పర్యవేక్షించుటకు గాను 43మంది జిల్లా స్థాయి అధికారులను కేటాయించడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల పరివేక్షణలో జిల్లా స్థాయి అధికారులు పరిశీలించవలసిన అంశాలను కలెక్టర్ తెలియజేసారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా వైద్యాధికారి డా.కె.వి.ఎస్ గౌరీశ్వరరావు, ఆరోగ్య శ్రీ సమన్వయ అధికారి డా.పి.రామకృష్ణ, జెడ్.పి సిఇఓ ఎన్.వి.వి.సత్యనారాయణ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.ఎమ్.రాఘువేంద్రరావు, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ డి.రాంబాబు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)